నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

CHANGE OF NAME
I, CHITKESHI ISHAAN (Old Name) R/o. H.No. 1-3-132/4, Shastrinagar, Nirmal, hereby declare that I have changed my name as CHITKESHI ISHAAN SAI (New Name)

CHANGE OF NAME
I, CHITKESHI VIHAAN (Old Name) R/o. H.No. 1-3-132/4, Shastrinagar, Nirmal, hereby declare that I have changed my name as CHITKESHI VIHAAN SAI (New Name)

CHANGE OF NAME
I, AYAN KHAN S/o. MUNEER KHAN (Old Name) R/o. H.No. 1-2-100/46, Madina Colony, Nirmal hereby declare that I have changed my name as Mohammed Ayan Khan S/o. Mohammed muneer Khan (new Name)

CHANGE OF NAME
I, AMAN KHAN S/o. MUNEER KHAN (Old Name) R/o. H.No. 1-2-100/46, Madina Colony, Nirmal hereby declare that I have changed my name as Mohammed Aman Khan S/o. Mohammed muneer Khan (new Name)

PLOT FOR SALE
★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers.
Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఎదులాపురం,అక్టోబర్ 6: ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్‌లో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. వివరాలు.. ఏఆర్ కానిస్టేబుల్ రాథోడ్ వినోద్ తన కుమారుడు రాథోడ్ జగన్‌ను ఒక ప్రైవేటు పాఠశాలకు మోటార్ సైకిల్ పై తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో రాంనగర్ నుంచి సాయివంశీ అనే డిగ్రీ విద్యార్థి ద్విచక్ర వాహనంపై కళాశాలకు వెళ్తున్నాడు. ఈ రెండు మోటార్‌సైకిళ్లు ఢీకొట్టుకోవడంతో రెండు మోటార్‌సైకిళ్ల మీద ఉన్నవారు కిందపడిపోయారు. వెంటనే స్థానికులు వారిని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఇందులో వంశీ తలకు తీవ్రగాయాలు కాగా తరువాత నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. వంశీ తండ్రి రవీందర్‌గౌడ్ కిరాణ దుకాణం నడుపుతున్నాడు. రోడ్డు ప్రమాదంలో తమ ఒకానొక కుమారుడు అకాల మరణం చెందడంపై తలిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ విషయంలో మావల పోలీసులను సంప్రదించగా ఇంకా ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

నేడు మంచిర్యాలకు మంత్రి హరీశ్‌రావు

- మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో పర్యటించనున్న వైద్యారోగ్యశాఖ మాత్యులు
- రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

మంచిర్యాల, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నేడు పర్యటించనున్నారు. మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. హాజీపూర్ మండలం పడ్తనపల్లిలో రూ.85 కోట్లతో నిర్మించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభిస్తారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌తో మండలంలోని 10 వేల ఎకరాలకు సాగు నీరు అందనున్నది. అనంతరం దొనబండ గ్రామంలో నిర్వహించే ప్రగతి నివేదన సభలో మంత్రి పాల్గొంటారు. అక్కడి నుంచి చెన్నూర్‌కు చేరుకొని రూ.10 కోట్లతో నిర్మించిన 50 పడకల దవాఖానను మంత్రి ప్రారంభిస్తారు. మున్సిపల్ నిధులు, టీయూఎఫ్‌ఐడీసీ నిధులు, ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి ద్వారా మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులను అంకురార్పన చేస్తారు. చెన్నూర్ పట్టణంలో రూ.2 కోట్లతో నిర్మించే మోడ్రన్ ధోబీ ఘాట్ పనులు, టీయూఎఫ్‌ఐడీసీ నిధులు రూ.23 కోట్లతో చేపట్టే పనులకు భూమి పూజ చేస్తారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.20 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పూర్తి కావచ్చిన దృష్ట్యా, ఆ పనులకు కూడా మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేస్తారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించే రోడ్‌షోలో మంత్రి పాల్గొననున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో మంచిర్యాల జిల్లాకేంద్రంతో పాటు దొనబండలో భారీ ఏర్పాట్లు చేశారు. మంచిర్యాల, నస్పూర్ పట్టణాల నుంచి సభ నిర్వహించే దొనబండకు భారీ బైక్ ర్యాలీ తీయనున్నారు. బహిరంగ సభకు వేలాది మంది హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. చెన్నూర్ పట్టణంలో నిర్వహించే రోడ్‌షోకు యంత్రాంగం, అధికారులు పటిష్ట భద్రత ఉండేలా చూస్తున్నారు. చెన్నూర్ పట్టణం మొత్తం జెండాలు, భారీ కటౌట్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

మంచిర్యాల జిల్లాలో మంత్రి హరీశ్‌రావు టూర్ షెడ్యూల్ ఇదే..

- శనివారం ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి 8.30 గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.
- ఉదయం 10.30 గంటలకు మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట పోలీస్ బెటాలియన్‌కు చేరుకుంటారు.
- ఉదయం 10.45 గంటలకు బెటాలియన్ నుంచి బయల్దేరి 11 గంటలకు దొనబండ గ్రామానికి చేరుకుంటున్నారు. అక్కడ పడ్తనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారు.
- ఉదయం 11.30 గంటలకు అక్కడి నుంచి బయల్దేరి ఉదయం 11.45 గంటలకు గుడిపేట పోలీస్ బెటాలియన్‌కు వస్తారు. అక్కడ 11.50 గంటలకు హెలికాప్టర్ బయల్దేరి చెన్నూర్ మినీ స్టేడియానికి చేరుకుంటారు.
- చెన్నూర్‌లో 50 పడకల దవాఖానను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
- అనంతరం చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించే రోడ్‌షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.45 గంటలకు భోజనం చేసి హెలిక్యాప్టర్‌లో తిరిగి వెళ్లిపోతారు.

నిర్మల్‌కు రూ. 45 కోట్లు విడుదల

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 6: నిర్మల్ పట్టణానికి ప్రత్యేక అభివృద్ధి నిధులను విడుదల చేస్తూ శుక్రవారం రాత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణా రావు ఉత్తర్వులు విడుదల చేశారు. నిర్మల్ పట్టణంలో అభివృద్ధి పనులకు రూ.38 కోట్లను విడుదల చేశారు. నాలుగు వరుస ల బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్‌తో బంగల్‌పేట్- విశ్వనాథ్ పేట్ మార్గంలో రోడ్డును నిర్మించేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. జీవో నంబర్ 461 ద్వారా మరో రూ.2 కోట్లు క్రిస్టియన్ కమ్యూనిటీ హాళ్లు, రూ.5 కోట్ల నిధులతో మైనార్టీ కమ్యూనిటీ హాళ్ల కోసం వెచ్చించనున్నారు. ఈనిధులతో నిర్మల్ పట్టణం మరింత అభివృద్ధి చెందనుంది.

28న భీం వర్ధంతిని వైభవంగా నిర్వహించాలి

కెరమెరి, అక్టోబర్ 6: ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రం భీం 83వ వర్ధంతికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బోర్కడే హేమంత్, ఉట్నూర్ ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని జోడేఘాట్ కుమ్రం భీం స్మారక మ్యూజియం హాల్‌లో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహించనున్న వర్ధంతి లోపు ఎన్నికల కోడ్ వస్తే దర్బార్ రద్దు చేసి, ఆదివాసుల సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి నివాళులర్పించాలన్నా రు. అనంతరం కళాకారులతో నాటికలు, నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇక ఆయా శాఖల అధికారులకు సూచనలు చేశారు. ఆసిఫాబా ద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఏఎస్పీ అచ్చేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

గోండ్ రాజుల కోట అభివృద్ధికి కృషి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న పీవో బాజ్‌పాయ్, జడ్పీచైర్మన్ జనార్దన్

ఉట్నూర్,అక్టోబర్ 6 : ఉట్నూర్ గోండు రాజుల కోట పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కోట ఆవరణలో ఐటీడీఏ పీవో బాజ్‌పాయ్‌తో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడు తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏజెన్సీలోని పురాతన కట్టడమైన గోండు రాజుల కోటను రూ.3.70 లక్షలతో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మార్చుతున్నదన్నారు. ఇందులో భాగంగా కోట చుట్టూ వాకింగ్ ట్రాక్, గోండ్ రాజుల చరిత్రను తెలిపేందుకు మినీ థియేటర్, గార్డెన్ ఇలా అనేక రకాలుగా అభివృద్ధి పరుస్తున్నదని చెప్పారు. ఈ అభివృద్ధితో ఉట్నూర్ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలకు ఆహ్లాదం పంచనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజి నీరింగ్ ఈఈ భీంరావు, పీఏసీఎస్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్ దొర, మర్సకోల తిరుపతి, బీఆర్ఎస్ నాయకుడు కందుకూరి రమేశ్, ఆశన్న, సోనేరావు, గిరిజన నాయకులు, కార్యకర్తలు, ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ఎన్నం నవీన్ (ఫైల్)

బోథ్, అక్టోబర్ 6 : బోథ్‌కు చెందిన ఎన్నం నవీన్ (24) అనే యువకుడు శుక్రవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రాము తెలిపారు. గతేడాదిన్నర క్రితం నవీన్ దన్నూర్‌కు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గా యాలై అనారోగ్యం పాలయ్యా డు. అప్పటి నుంచి ఆరోగ్యం బాగాలేకపోవడంతో నొప్పులు భరించలేక జీవితం పై విరక్తితో తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య పూజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మృతుడికి భార్యతోపాటు కుమారుడు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

లోకేశ్వరం, అక్టోబర్, 6 : మండలంలోని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలితా భోజన్న ఆధ్వర్యంలో శుక్రవారం రైతు వేదికలో బామ్ని గ్రామ ఉపసర్పంచ్ వినోద్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో దాదాపు 30 మంది వరకు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు నిరుపేద కుటుంబాలకు దోహదపడుతున్నాయని, సంక్షేమ పథకాలను చూసే బీఆర్ఎస్‌లో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, నాయకులు సుదర్శన్‌రెడ్డి, గంగయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీ సాగర్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారితో నాయకులు

ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

- ట్రిపుల్ ఐటీ వీసీ వెంకటరమణ

విద్యార్థులను అభినందిస్తున్న వీసీ

బాసర, అక్టోబరు 6 : ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ట్రిపుల్ఐటీ బాసర వీసీ వెంకటరమణ అన్నారు. ఓటు హక్కు అవగాహనపై జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఆర్జీయూకేటీ నుంచి నిర్వహించిన స్కిట్‌కు రూ.10వేలు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతిని విద్యార్థులు అందుకున్నారు. ఈ వీడియోను జిల్లా ఎలక్షన్ కార్యాలయంలో ప్రదర్శించారు. కాగా ఆ విద్యార్థులను వీసీ వెంకటరమణ శుక్రవారం అభినందిం చారు. ఓటు హక్కుపై నిర్వహించిన స్కిట్ బాగుందని, బహుమతి అందుకోవ డం ఆనందంగా ఉందన్నారు. ప్రతి పౌరుడు ఓటును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శన సమన్వయ కర్త డాక్టర్ రాములు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేశ్‌రెడ్డి, ప్రొగ్రాం ఆఫీసర్ డా. విజయ్‌కుమార్, ఆసోషియేట్ డీన్ డాక్టర్ పావని విద్యార్థులు పాల్గొన్నారు.

- అథ్లెటిక్స్ క్రీడల్లో ఆర్జీయూకేటీ విద్యార్థి ప్రతిభ

బాసర ఆర్జీయూకేటీ మెకానికల్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎం. ప్రభాకర్‌రావు అథ్లెటిక్స్ క్రీడల్లో ప్రతిభ కనబర్చినట్లు డైరెక్టర్ సతీశ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లాలో సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దాదాపు 20 మంది విద్యార్థులు 100 మీటర్ల, ఎనిమిది వందల మీటర్ల, 15మీటర్ల పరుగుల పందెలలో, షాట్ పుట్స్ జావాలిన్ త్రో క్రీడల్లో పాల్గొనారు. ఆర్జీయూకేటీ విద్యార్థి ప్రభాకర్ రావు హైజంప్ విభాగంలో ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించాడు. దీంతో శుక్రవారం విద్యార్థి ప్రభాకర్‌రావును ఆర్జీయూకేటీ ఇన్‌చార్జి వీసీ వెంకటరమణ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు, పీడీలు శ్యాంబాబు, రవికిరణ్, పీఈటీలు, రఘువీర్, వసంత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.